సాక్షి
తిరుపతి
గురువారం। 12। జనవరి। 2023



బంగారం :
24 క్యారెట్లు 10 గ్రాములు రూ.57,810
22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,164
వెండి:
హోల్‌సేల్ ధర (కిలో) రూ.70,400
రిటైల్ వెండి గ్రాము రూ.72.40

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	31	16
చిత్తూరు	31	16
తిరుమల	27	12
గూడూరు	31	18
నగరి	32	17



అలిపిరికి విద్యుత్ బస్సులు

తిరుపతి అర్బన్ : అలిపిరి ఆర్టీసీ డిపోకు 52 విద్యుత్ బస్సులు చేరుకున్నట్లు ఇన్‌చార్జి డీఎం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నెలలోపు మరో 48 బస్సులు రానున్నట్లు వెల్లడించారు.

ప్రజాసేవలో అహర్నిశలు శ్రమించే పోలీసులు ఆటవిడుపు తీసుకున్నారు. అలుపెరుగక విధులు నిర్వర్తించే రక్షకులు కాస్తంత సేదతీరారు. సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. హోదాలు మరిచి కుటుంబసభ్యులతో కలిసి వేడుకలు నిర్వహించారు.

భోగి వెలుగులు.. సంక్రాంతి సొబగులు



భోగి మంటలు వీక్షిస్తున్న చెవిరెడ్డి, కలెక్టర్, ఎస్పీ తదితరులు

- పోలీస్ మైదానంలో అంబరాన్నంటిన సంబరాలు
- సంస్కృతి గొప్పదనం చాటేలా ప్రదర్శనలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- సంప్రదాయ దుస్తులతో హాజరైన అతిథులు
- ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు కుటుంబాలు



ముగ్గు వేస్తున్న ఎస్పీ కుమార్తె ధాత్రిసాయి



బసవన్నకు నమస్కరిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా



ఎడ్ల బండిపై పోలీస్ మైదానంలోకి వస్తున్న ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పీ

తిరుపతి కల్చరల్ : తిరుపతి పోలీస్ పరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఎస్పీ పరమేశ్వరరెడ్డి, ఆయన సతీమణి సాయి ప్రసన్న ఆధ్వర్యంలో పోలీస్ కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రంగవల్లులు వెల్లివిరిశాయి. భోగి మంటల వెలుగులు.. ఎడ్లబండ్ల జోరు.. డూడూ బసవన్నల విన్యాసాలు.. ముత్యాల గొబ్బెమ్మలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యఅతిథులుగా మంత్రి ఆర్‌కే రోజా, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి దంపతులు, టీటీడీ సీవీఎస్‌ఓ నరసింహకిషోర్, మేయర్ శిరీష, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి హాజరయ్యారు. వివిధ పోటీల్లో గెలుపొందిన పోలీసు కుటుంబసభ్యులకు బహుమతులు పంపిణీచేశారు. సంక్రాంతి సంబరాలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఎడ్లబండిపై మైదానంలోకి రావడం విశేషం. మంత్రి రోజా మాట్లాడుతూ శాంతిభద్రతల రక్షణలో తీరిక లేకుండా విధులు నిర్వర్తించే పోలీసులు సంక్రాంతి సంబరాల్లో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా జీవనం సాగించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కులశేఖర్, విమలకుమారి, మునిరామయ్య, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమం

- జన్మభూమి కమిటీల మధ్యవర్తిత్వం లేదు
- పారదర్శకంగా పథకాల అమలు
- అర్హులందరికీ లబ్ధి
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- వివరాలు 8లో ▸



హెల్త్ క్లినిక్ ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్

క్వారీల నిర్వహణపై సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్ : జిల్లాలోని క్వారీల నిర్వహణపై కలెక్టర్ వెంకటరమణారెడ్డి బుధవారం సమీక్షించారు. మొత్తం 117 క్వారీలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు పొందినా కొన్నింటిని ఇప్పటికీ ప్రారంభించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. షోకాజ్ నోటీసులు జారీ చేసినా స్పందించని 25 క్వారీలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్వారీ యజమానులు రెన్యూవల్, బదిలీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో మైనింగ్ శాఖ ఉప సంచాలకులు ప్రసాద్, సూర్యచంద్రరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ మదన్ మోహన్ రెడ్డి, ఈఈ రాజశేఖర్, ఏడీ ప్రకాష్ పాల్గొన్నారు.

కోడి పందెం రాయుళ్ల అరెస్టు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్) : మండలంలోని కారాకొల్లు గ్రామం వద్ద కోడి పందెం స్థావరంపై బుధవారం దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ రాఘవేంద్ర తెలిపారు. నిందితుల నుంచి రూ.1,200, రెండు కోళ్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

బడుగు బతుకులకు తోడు



లబ్ధిదారులకు మెగా చెక్కు అందిస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- జగనన్న తోడు పథకం కింద ఆరోవిడత వడ్డీ
- 34,243 మంది చిరువ్యాపారులకు లబ్ధి
- మొత్తం రూ.78.67లక్షలు జమ

తిరుపతి అర్బన్ : చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ప్రభుత్వం జగనన్న తోడు పథకం ప్రవేశపెట్టిందని కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆరో విడత జగనన్న తోడు జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో లబ్ధిదారులు వీక్షించారు. అనతరం కలెక్టర్ మాట్లాడుతూ తోపుడు బండ్లు, ఫుట్‌పాత్, వీధుల్లో వివిధ వస్తువులు, కూరగాయలు, పండ్లు విక్రయించి జీవనం సాగించేవా రు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్ నిర్వాహించేవారు, పలు రకాల చేతివృత్తులతో పొట్టపోసుకువారికి జగనన్న తోడు పథకం కింద రూ.10వేల చొప్పున రుణాలు మంజూరు చేశామన్నారు. ఈ క్రమంలో ఆయా రుణాలకు సంబంధించి ఆరు మాసాల వడ్డీని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ఈ పథకం కింద జిల్లావ్యాప్తంగా సుమారు 34,243 మందికి రూ.78.67లక్షల వడ్డీ నగదును అందజేసినట్లు వివరించారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడు తూ ప్రజాసంకల్ప యాత్ర సమయంలో గుర్తించిన ప్రజల కష్టాలను అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీరుస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ రా జ్యం స్థాపించారని కొనియాడారు. ప్రభుత్వ సాయా న్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ జ్యోతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్, డీఆర్‌డీఏ సిబ్బంది పట్టాభి, మాధవి, ధనంజయరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమం



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ, జనసేన నేతలు

77సదుం: అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆయన బుధవారం పాలమంద, 79ఏ చింతమాకులపల్లె, చింతలవారిపల్లె, ఊటుపల్లె పంచాయతీల్లో పల్లెబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. మంత్రి మాట్లాడుతూ పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని తెలిపారు. పథకాల మంజూరులో ప్రస్తుతం గత ప్రభుత్వంలోలా జన్మభూమి కమిటీల మధ్యవర్తిత్వం లేదని చెప్పారు. సచివాలయాల ద్వారా అర్హులను గుర్తించి నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేసి పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్టు వివరించారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న సీఎం జగన్‌కు అందరూ అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో గతంలో కంటే గొప్ప విజయాన్ని అందించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ, జనసేన నేతల చేరిక

మండలంలోని ఊటుపల్లె పంచాయతీ తుమ్మగుంటపల్లెకు చెందిన టీడీపీ, జనసేన నాయకులు పెనుబాల వెంకటరమణ, పెనుబాకు బసవయ్యకు సంబంధించిన 10 కుటుంబాల వారు మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పలువురు పార్టీలో చేరుతున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు జింకా చలపతి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ యల్లప్ప, డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ గురుమూర్తికి సత్కారం



ఎంపీని సత్కరిస్తున్న మత్స్యకారులు

తిరుపతి మంగళం : ఎంపీ గురుమూర్తిని బుధవారం వాకాడు మండలానికి చెందిన పలువురు మత్స్యకారులు ఘనంగా సత్కరించారు. పులికాట్ ముఖద్వారం పూడికతీతపై పార్లమెంట్‌లో ప్రస్తావించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తీరప్రాంతంలో తుపాను షెల్టర్, తాగునీటి సౌకర్యం, రోడ్ల నిర్మాణం తదితర సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. మత్స్యకారుల సమస్యలపై ఎంపీ గురుమూర్తి సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పోలీస్ సిబ్బందితో ముఖాముఖి

తిరుపతి క్రైమ్ : పోలీసు సిబ్బందితో ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి బుధవారం ముఖాముఖి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మరోపేరు పోలీస్‌శాఖ అన్నారు. ప్రజారక్షణలో విధులు నిర్వర్తిస్తున్నందుకు గర్వపడాలని సూచించారు. పని ఒత్తిడి ఎక్కువైనా ఇష్టంగా ప్రజాసేవ చేయాలని కోరారు. అలాగే పోలీసులు ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పోలీసు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కులశేఖర్, ఏఓ కిషోర్ కుమార్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమశేఖర్ పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



గురుదక్షిణామూర్తి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి

శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని బుధవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

వసంత పంచమికి స్పెషల్ టూర్

తిరుపతి అలిపిరి : వసంత పంచమి పురస్కరించుకుని ప్రత్యేక టూర్ ప్యాకేజీని రూపొందించినట్లు పర్యాటకశాఖ తిరుపతి డివిజనల్ మేనేజర్ గిరిధర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ ఉదయం తిరుపతి శ్రీనివాసం నుంచి స్పెషల్ యాత్ర బస్సు బయలుదేరుతుందన్నారు. నారాయణవనంలోని వేదనారాయణ స్వామి సన్నిధిలో పిల్లలకు ప్రత్యేకించి అక్షరాభ్యాసం నిర్వహించేలా యాత్రలో పొందుపరిచినట్లు వెల్లడించారు. టూర్‌కు రూ.375 టికెట్ ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వివరాలకు 9848007033 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

18న కానిస్టేబుల్ నమూనా పరీక్ష

తిరుపతి కల్చరల్: పోలీస్ కానిస్టేబుల్ పోస్టుకు పోటీ పడుతున్న అభ్యర్థుల కోసం ఈ నెల 18వ తేదీన నమూనా పరీక్ష నిర్వహించనున్నట్లు డీవైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.జయచంద్ర తెలిపారు. బుధవారం తిరుపతి సుందరయ్యనగర్‌లోని కమ్యూనిటీ హాల్లో నమూనా పరీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నమూనా పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థుల్లో విషయ పరిజ్ఞానం పెంపొందించడమే కాకుండా పరీక్షపై భయం పోగొట్టడమే తమ ఉద్దేశమన్నారు. ఆసక్తిగలవారు పరీక్ష ఫీజు కింద రూ.100 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు 9491311169, 9494891414 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.నరేంద్ర, సురేష్, చరణ్, విశ్వనాథ్, సోము, శేఖర్, చందు పాల్గొన్నారు.

సీఏ ఫలితాల్లో ఎమరాల్డ్స్ ప్రతిభ



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో ఎమరాల్డ్స్ డైరెక్టర్లు

తిరుపతి ఎడ్యుకేషన్: సీఏ ఇన్‌స్టిట్యూట్ ఈనెల 10వ తేదీ విడుదల చేసిన సీఏ ఇంటర్, ఫైనల్ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటినట్లు ఆ సంస్థ డైరెక్టర్లు ఇ.గిరిధర్ రెడ్డి, కె.విశ్వనాథరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాల్లో కె.కార్తికేయ, ఆర్.లలిత్, ఏ.మోహన్ వంశీ, ఎ.గగన్ సాయి టాపర్లుగా నివడంతో పాటు మొత్తంగా 54 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, అధ్యాపకుల బృందాన్ని వారు అభినందించారు.

అథ్లెటిక్స్ జిల్లా జట్లు ఎంపిక

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి ఎస్వీ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా అథ్లెటిక్స్ జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేశారు. 100, 200, 400, 800 మీటర్ల రన్నింగ్, షార్ట్ పుట్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో, ట్రిపుల్ జంప్, హైజంప్, లాంగ్ జంప్ పోటీలు చేపట్టి ప్రతిభ చూపిన బాలబాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. వీరు ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు శ్రీకాకుళంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఎస్‌జీఎఫ్ అండర్-19 కార్యదర్శి జయరామయ్య తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను టీటీడీ డీఈఓ ఎం.భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సి.ప్రకాష్‌బాబు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల పీడీ ఎస్.ముస్తాక్ అహ్మద్, సెలక్షన్ కమిటీ సభ్యులు నాగమణి, సుధాకర్ అభినందించారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

తిరుపతి క్రైమ్ : స్థానిక సుబ్బారెడ్డి నగర్‌లోని టీటీడీ ఏఈ సుబ్రమణ్యం ఇంట్లో బుధవారం మధ్యాహ్నం తలుపులు పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. సుమారు 60 గ్రాముల బంగారు నగలు, 2 కేజీల వెండి అపహరణకు గురైనట్లు బాధితుడు తెలిపారు. సుబ్రమణ్యం ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ చిన్న రెడ్డప్ప ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై ఆన్‌లైన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ

తిరుపతి రూరల్ : విద్యుత్ చార్జీల పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోష్‌రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో సేకరణ ఉంటుందని వెల్లడించారు. అభిప్రాయాలను తెలియజేసేవారు తమ పేరును ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు.